# జమీన్‌రైతు వెలువరిస్తున్న వార్తా కాంతిపుంజం

తేజ న్యూస్ వీక్లీ

## రంగుల వలలు

తెలుగులో బోలెడు పత్రికలున్నాయి; పంచవర్ణాలతో ఆకర్షిస్తున్నాయి; పెళ్లి కూతురు వలె ముస్తాబౌతున్నాయి; రంగుల వలలు విసురుతున్నాయి; రంగు రంగుల కలలు సృష్టిస్తున్నాయి; రాచ ఠీవితో మురిపిస్తున్నాయి; మనసును జోకొట్టే ముచ్చట్లతో మత్తెక్కిస్తున్నాయి; కానీ పత్రిక చేయాల్సిన పని మాత్రం మర్చిపోతున్నాయి.

'వార్త'ను వార్తగా ఇవ్వడం, వాస్తవాల ఆధారంగా వ్యాఖ్యానించడం పత్రికా ధర్మం. కాని, తెలుగు పత్రికలలో మనం చదువుతున్నవి - వక్రీకరించిన వార్తలు మాత్రమే! పాఠకులకు ఏది అవసరమో, సామాజిక స్పృహతో నిర్ధారించి ఇవ్వడం పత్రికల కర్తవ్యం. కాని, తమకేది అనుకూలమో దాన్నే వార్తగా మలచి ఇస్తున్నాయి పత్రికలు. ఈ ప్రక్రియలో సమాజానికి జరుగుతున్న అపకారం - 'నిజం' సమాధి కావడం. వాస్తవ సుగంధంతో కూడిన 'వార్త' - పాఠకుడి సామాజిక అవగాహన పెంచుతుంది; అవాస్తవమనే పై పూత పూసుకున్న వార్త - పాఠకుడి మెదడులో విషం నింపుతుంది; ప్రజాభిప్రాయాన్ని పెడదారి పట్టిస్తుంది. ఆంధ్రదేశంలో ఇప్పుడు జరుగుతున్నదదే!

## నిజాన్ని బ్రతికించుకుందాం

తెలుగు పత్రికా లోకంలో కనుమరుగై పోతున్న వార్తల్లోని నిజాన్ని బ్రతికించడం కోసమే - 'తేజ' తెలుగు వార పత్రిక ప్రచురణ. కడుపు రగిలే ఆవేశంతోనో, కడుపు మంటతోనో చెప్తున్న మాట కాదిది. కృత నిశ్చయంతో, కర్తవ్య దీక్షతో ప్రారంభిస్తున్న అక్షర యజ్ఞం.

## జమీన్‌రైతు నేపథ్యం

నిజాయితీగా, నిలకడగా, నిరంతరాయంగా, నిర్విఘ్నంగా తెలుగు పత్రిక ప్రచురించడమెట్లో ఆంధ్ర దేశానికి నిరూపించి చూపిన పత్రిక - 'జమీన్‌రైతు'. పత్రికా ప్రచురణను 75 సంవత్సరాల పాటు ఒక అసిధారావ్రతంగా, ఏకధాటిగా నిర్వహిస్తున్న చరిత్రకు - 'జమీన్‌రైతు' ఒక ఉదాహరణ, ఉపమానం. కలమే కరవాలంగా, అక్షరమే ఆయుధంగా, ఏడున్నర దశాబ్దాలుగా వార్తా సమరం సాగిస్తున్న "జమీన్‌రైతు" సంస్థ నుంచి వెలువడుతున్న మరొక వార్తా కాంతి పుంజమే - 'తేజ'.

నిజాన్ని నిర్భయంగా చెప్పడం "తేజ" లక్ష్యం.

వార్తల్లోని నిజాన్ని తిరిగి బ్రతికించడం "తేజ" ధ్యేయం

వాస్తవాల ప్రాతిపదికగా వ్యాఖ్యానించడం "తేజ" ఆశయం.

## పాఠకుడికి ఏది అవసరమో అవే!

**'తేజ' వార పత్రికలో ప్రధానంగా వుండే శీర్షికలు ఇవీ -**

- ఏ ఇజమూ ప్రభావితం చేయని నిజాలతో కూడిన రాజకీయ విశ్లేషణలు, విమర్శలు, వర్తమానాలు, వ్యాఖ్యలు, వ్యాఖ్యానాలు... వార్తలు!
- ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో సంభవించే రాజకీయ, సామాజిక, ఆర్థిక సంఘటనలపై తులనాత్మక అధ్యయనం
- జిల్లాలోని పల్లెల్లో, పట్టణాలలో రాష్ట్ర వ్యాప్త సంచలనం కల్గించే సంఘటనల పూర్వాపరాలు
- బాధా సర్పద్రష్టుల వ్యధా భరిత జీవితాలలోని కష్టాన్ని, నష్టాన్ని మానవీయ కోణంలో ఆవిష్కరించే కథనాలు
- తెలుగు నేలను రక్తపు మరకలతో మలినం చేస్తున్న ఫ్యాక్షనిస్టుల దురాగతాలు; వారి కత్తుల బోనులో చిక్కి వెలికి రాలేక నల్లుల్లా నలిగిపోతున్న నిరుపేదల జీవితావేదనలు
- సాహిత్యం, సారస్వతం, సంస్కృతి, గత స్మృతులు, గర్వించదగిన వ్యక్తులు. జాతి నిర్మాతల చిరు పరిచయాలు, పురాణ పురుషుల ముఖ చిత్రాలు, ఆధ్యాత్మిక చింతనలు, ఆరాధించే దైవాలు... కాలక్షేపానికి అందంలో ఆనందం, వంటావార్పు, వారఫలాలు వగైరా... వగైరా...
- తెరపై చిరునవ్వులు చిందించే కళాకారుల తెర వెనుక జీవితాలలోని కన్నీళ్లు, కడగండ్లు; సినీ మాయా జగత్‌లోని 'మాయ'ను కళ్ళ ముందు నిలిపే కఠోర వాస్తవాలు.
- చుట్టూ వున్న సమాజంలో, మన చుట్టూ నడుస్తున్న సామాజిక, రాజకీయ జీవనాన్ని ప్రతిబింబించే చిరు కథలు; పోలీసు అకృత్యాలను ఎండగట్టే సీరియల్ నవల!
- స్కూలు తర్వాత ఏ కాలేజీలో ఏ చదువు మంచిది; కాలేజి తర్వాత ఏ రంగంలో ఉపాధి దొరికేది వివరిస్తూ, యువతరానికి మార్గదర్శకత్వం నెరపే - కెరీర్ గైడెన్స్
- జీవితాలను తారు మారు చేస్తున్న సైన్స్ అండ్ టెక్నాలజీ విచిత్రాలు
- రైతును ముందుకు నడిపించే మోడరన్ అగ్రికల్చరల్ టెక్నిక్స్!

ఒక్క మాటలో చెప్పాలంటే - తెలుగు పాఠకుడు చాన్నాళ్ళ నుంచి ఎదురు చూస్తున్న సమగ్ర, సామాజిక, రాజకీయ వార పత్రిక - "తేజ".

- ★ సంచలన, సంపూర్ణ వార్తా కదంబం - తేజ
- ★ అక్రమార్కుల వెన్నులో చలిపుట్టించే కలం కరవాలం - తేజ
- ★ రాజకీయ మదగజాలకు అక్షరాంకుశం - తేజ
- ★ మత్తిల్లిన అధికారగణ తురగాలకు చెర్నాకోలు - తేజ
- ★ తెలుగు పాఠకుడికి నమ్మిన తోడు - తేజ
- ★ ఇంటిల్లిపాదికీ వినోద, విజ్ఞాన, వికాస కరదీపిక - తేజ

పాఠకుల సాక్షిగా
నిజమే చెప్తామని
ప్రమాణం చేస్తున్నాము

- తేజ న్యూస్ వీక్లీ కుటుంబం

తేజ న్యూస్ వీక్లీ

**Zamin Ryot Publications Pvt. Ltd.,**

Street No:8, Erramanjil Colony, Hyderabad - 500 082

Ph: 040 - 23314151, 52. Fax: 040-23314153. www.teja.co.in

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.